ఆంధ్రప్రభ

కృష్ణా | ఎన్‌టీఆర్

శుక్రవారం | 5 జూన్ 2026 | 16 పేజీలు


## యువత చేతుల్లోనే రేపటి భారత్ !

- విద్య, నైపుణ్యాలు పెంపొందించుకుని ఉన్నతంగా ఎదగాలి
- ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి
- సోషల్ మీడియాను దుర్వినియోగం చేయవద్దు
- గిరిజనుల సాధికారత లక్ష్యంగా కమిషన్ అడుగులు
- జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యా

4 లో



## చంద్రబాబు హామీలపై వైసీపీ నిరసన గళం

- టీడీపీ మేనిఫెస్టో దహనం చేసి ఆందోళన
- ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయరా..?
- జూన్ 8న టౌన్ హాలులో సమావేశం, 12న భారీ ర్యాలీ చేస్తాం
- వైసీపీ ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్

16 లో




భారీ ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నేతలు

## రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునఃప్రతిష్ఠకు రెండేళ్లు

4 లో

- ఐదేళ్ల వైసీపీ అరాచకాన్ని సమాధి చేసి ప్రజా ప్రభుత్వం స్థాపించాం
- దౌర్జన్యాలు , వేధింపులు, హత్యలే లక్ష్యంగా గత పాలనలో గడిచింది
- మంత్రి కొల్లు రవీంద్ర



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర





# రెజోనెన్స్‌లో సేఫ్టీ ఉందా..?

- విద్యార్థుల ప్రమాణాలను పణంగా పెట్టిన రెజోనెన్స్ యాజమాన్యం
- సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించాలా.. ? అనే ప్రశ్నలు...!
- ఫైర్ ఇంజన్ , అంబులెన్స్ ప్రవేశంపై తలెత్తుతున్న సందేహాలు
- రెసిడెన్షియల్ అనుమతులతోనే విద్యా కార్యకలాపాలా..?
- అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థుల రక్షణపై తల్లిదండ్రుల్లో ఆందోళన ..!
- భవన భద్రత, ఫైర్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం చుట్టూ 6 మీటర్లు వదిలిపెట్టారా
- కళ్లు మూసుకున్న ఫైర్, విద్యా, మున్సిపల్ శాఖలు

రాష్ట్రంలో పలు ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కనీస అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు లేకపోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. నిబంధనల ప్రకారం ప్రతి విద్యాసంస్థ అగ్నిమాపక శాఖ నుంచి తప్పనిసరిగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందాల్సి ఉండగా వందలాది కళాశాలలు ఈ నిబంధనలను బేఖాతర్ చేస్తున్నాయి. అయితే ఆ నిబంధనలు మాకు కాదు అంటూ యథేచ్ఛగా విద్యార్థుల ప్రాణాలు బలిగా పెట్టింది. తిరువూరు రెజోనెన్స్ జూనియర్ కళాశాల యాజమాన్యం భవన భద్రత, ఫైర్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం చుట్టూ 6 మీటర్లు విడిచిపెట్టాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా నిర్మించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

ఆంధ్రప్రభ, నిఘావిభాగం

8 లో



న్యూ పీఅండ్‌టీ కాలనీలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణం

# అక్రమార్కులకు కొండంత అండ

- తూర్పు నియోజకవర్గంలో యథేచ్ఛగా నిర్మాణాలు
- రాజకీయ ఒత్తిళ్లతో కీలు బొమ్మలా అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్
- కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్
- అధికారులు ముడుపుల మత్తుతో.. కార్పొరేషన్‌లో విచ్చలవిడిగా నిర్మాణాలు
- నాయకులకు అమ్ముడుపోతున్న అధికార గణం

విజయవాడ పట్టణంలో విచ్చలవిడిగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు అధికారులు కొండంత అండగా నిలబడ్డారు. విజయవాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఆంధ్రప్రభ వరుస కథనాలను ప్రచురించి అవినీతిని వెలుగులోకి తీసుకొస్తోంది. భారీ భవంతులు తూర్పు నియోజకవర్గంలో యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు మౌనంగా ఉండటం వెనుక చాలా విషయాలు రహస్యంగా సాగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రశ్నించే వారిని లెక్క చేయకుండా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో అనుమతులు లేని నిర్మాణాలు జరుగుతున్నాయి. పైకి మాత్రం కార్పొరేషన్ నుంచి కనీస అనుమతులు తీసుకున్నట్టు చూపిస్తూ భవనంపై ఏకదాటిగా ఐదారు అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా నిర్మించేస్తున్నారు.

ఆంధ్రప్రభ, నిఘావిభాగం

4 లో



## మెటా-వి భాగస్వామ్యంతో సురక్షిత డిజిటల్ వెరిఫికేషన్

ఉయ్యూరు ,జూన్ 4 (ఆంధ్రప్రభ) : మెటా ప్లాట్‌ఫామ్‌లైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వినియోగదారులకు మరింత సురక్షితమైన, వేగవంతమైన, నిరాటంకమైన వెరిఫికేషన్ సేవలు అందించేందుకు వొడాఫోన్ ఐడియా (వి) సంస్థ మెటాతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా నెట్‌వర్క్ ఆధారిత అథెంటికేషన్ సొల్యూషన్ సైలెంట్ మొబైల్ వెరిఫికేషన్‌ను ప్రవేశపెట్టినట్లు సంస్థ ప్రకటించింది. కొత్త యూజర్ రిజిస్ట్రేషన్, మొబైల్ నంబర్ వెరిఫికేషన్, లాగిన్, రీ- లాగిన్, అకౌంట్ రికవరీ, సెక్యూరిటీ చెక్స్ వంటి సందర్భాల్లో ఈ సదుపాయం ఉపయోగపడనుంది. వినియోగదారులు స్వయంగా వివరాలు నమోదు చేయాల్సిన అవసరం లేకుండా, ఇతర యాప్‌లకు మారకుండా లేదా ఓటీపీ సందేశాల కోసం వేచి చూడకుండా, బ్యాక్‌గ్రౌండ్‌లోనే మొబైల్ నంబర్‌ను ధృవీకరించే విధంగా ఈ సాంకేతికత పనిచేస్తుంది. వి వినియోగదారులు తమ మొబైల్ నెట్‌వర్క్ ద్వారా మెటా యాప్‌లను ఉపయోగిస్తున్నప్పుడు వెరిఫికేషన్ ప్రక్రియ టెలికాం నెట్‌వర్క్ ద్వారా నేరుగా పూర్తవుతుందని సంస్థ తెలిపింది. దీని వల్ల యాప్‌లలో వేగంగా లాగిన్ కావడం, పదేపదే వివరాలు నమోదు చేయాల్సిన అవసరం తగ్గడం, ఫిషింగ్ మరియు డిజిటల్ గుర్తింపు దొంగతనం వంటి ముప్పుల నుంచి మెరుగైన రక్షణ లభిస్తుందని పేర్కొంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ వ్యవస్థలో సైబర్ భద్రత, నమ్మకమైన అథెంటికేషన్ ప్రక్రియలకు ఈ సాంకేతికత తోడ్పడుతుందని సంస్థ అభిప్రాయపడింది.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య
### - మీ బిడ్డల్ని చేర్పించండి

■ మండల విద్యాశాఖ అధికారి



హనుమాన్ జంక్షన్, జూన్ 4 (ఆంధ్రప్రభ) :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా నిర్వహించే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కోసంమండలంలోని అంపాపురం పరిసర ప్రాంతాలలో గురువారం మండల విద్యాశాఖాధికారి 1, నేస్తం బడికి రా కార్యక్రమం నిర్వహించారు . ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను తల్లిదండ్రులకు వివరించారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన సర్కారు బడులలో అందిస్తున్నాట్లు తెలియజేసారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖాధికారి 1 రాంబాలాసింగ్ మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తు ప్రైవేట్ పాఠశాల్లో చదువుతున్న తమ బిడ్డలని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులను అభినందిస్తు భవిష్యత్ లో మీ బిడ్డలు విద్యలో రాణించేందుకు మేము మా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్షా, కృష్ణా జిల్లా తరఫున జిల్లా ఏ.యస్. వో. డి . నగేష్ , జిల్లా జి. సి. డి. వో జి. కె. పద్మజా , ఉపాధ్యాయులు, సి.ఆర్.యమ్.టి లు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి ముగ్గురు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థుల గృహాలకు వెళ్లి, తల్లిదండ్రుల యొక్క సమ్మతిని పొంది వాళ్ల వివరాలను పాఠశాలలో నమోదు చెయ్యడం జరిగింది.

## ఫ్లాగ్‌షిప్ ప్రపంచంలో కొత్త సవాల్...
### - అందరి చూపు దీనిపైనే..!

విజయవాడ , 4 జూన్ (ఆంధ్రప్రభ) : మొబైల్ టెక్నాలజీ, ఆవిష్కరణల రంగంలో గ్లోబల్ లీడర్‌గా గుర్తింపు పొందిన మోటరోలా 2026 సంవత్సరానికి అత్యంత స్టైలిష్ ఆల్‌రౌండర్ స్మార్ట్‌ఫోన్‌గా మోటరోలా ఎడ్జ్ 70 ప్రో ప్లస్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. రూ.44,999 ప్రారంభ ధరతో అందుబాటులోకి వచ్చిన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రోగ్రేడ్ ఫోటోగ్రఫీ, ఆధునిక ఏఐ ఫీచర్లు, ఫ్లాగ్‌షిప్ స్థాయి పనితీరుతో వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందించారు. ఈ ఫోన్‌లో మోటో ఏఐ ఆధారిత క్వాడ్ 50 మెగాపిక్సెల్ ప్రో గ్రేడ్ కెమెరా వ్యవస్థను అందించారు. ఇందులో 50ఎంపీ సోనీ లిటియా 710 మెయిన్ కెమెరా, 50ఎంపీ 3.5ఎక్స్ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా, 50ఎంపీ అల్ట్రా వైడ్ ప్లస్ మాక్రో విజన్ కెమెరా, 50ఎంపీ క్వాడ్ పిక్సెల్ సెల్ఫీ కెమెరా ఉన్నాయి. 50ఎక్స్ ఏఐ సూపర్ జూమ్ ప్రో సాయంతో దూరంలోని వస్తువులను కూడా స్పష్టంగా చిత్రీకరించే అవకాశం కల్పించారు. తక్కువ వెలుతురులోనూ అత్యుత్తమ ఫోటోగ్రఫీ అనుభవాన్ని అందించేలా ప్రధాన కెమెరాను రూపొందించారు. మోటో ఏఐ సపోర్ట్‌తో ఫోటోలలో సహజ రంగులు, మెరుగైన డైనమిక్ రేంజ్, స్పష్టమైన వివరాలు కనిపించేలా సాంకేతికతను అందించారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్ ) కారణంగా వీడియోలు, ఫోటోలు మరింత స్థిరంగా రికార్డ్ అవుతాయి. పరికరంలో అధునాతన ఆన్-డివైస్ ఏఐ సామర్థ్యాలు గల మీడియాటెక్ డైమెన్సిటీ 8500 ఎక్స్‌ట్రీమ్ ప్రాసెసర్‌ను అమర్చారు. ఇది వేగవంతమైన పనితీరు, మెరుగైన మల్టీటాస్కింగ్ అనుభవాన్ని అందిస్తుంది. వినోదాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు 144హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 1.5కే ట్రూ కలర్ క్వాడ్ కర్వ్డ్ ప్యాంటోన్ ధృవీకరించిన డిస్‌ప్లేను అందించారు. సాటిన్-లక్స్, స్వెడ్ ఉడ్, ట్విల్ ఇన్‌స్పైర్డ్ ఫినిష్‌లతో ప్రత్యేక డిజైన్ ఎంపికలను కూడా పరిచయం చేశారు. భారీ 6500ఎం ఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 90డబ్ల్యూ టర్బోపవర్ ఫాస్ట్ ఛార్జింగ్, 15డబ్ల్యూ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో దీర్ఘకాలిక బ్యాటరీ పనితీరును అందిస్తుంది. ఐపీ68, ఐపీ69 రేటింగ్‌లతో పాటు మిలిటరీ గ్రేడ్ మన్నికను కలిగి ఉండటంతో కఠిన పరిస్థితుల్లోనూ పరికరం భద్రంగా పనిచేస్తుంది. ప్రో గ్రేడ్ కెమెరా వ్యవస్థ, శక్తివంతమైన ఏఐ సామర్థ్యాలు, ఆకర్షణీయమైన డిజైన్, ఫ్లాగ్‌షిప్ స్థాయి ఫీచర్ల సమ్మేళనంగా మోటరోలా ఎడ్జ్ 70 ప్రో ప్లస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో కొత్త పోటీకి తెరలేపనుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం

■ ఎమ్మెల్యే ప్రసాద్



పోరంకి టీడీపీ కార్యాలయంలో ఎల్ఓసి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసాద్

పెనమలూరు ,జూన్ 4 (ఆంధ్రప్రభ) : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ పాలనకు మూలస్తంభమని,ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బోడే ప్రసాద్ గారు అన్నారు,ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ,అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసాద్- గారి చేతుల మీదుగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సుమారు రూ.6.80 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ఎల్ఓసీ పత్రాలు అందజేయడం జరిగింది. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం గొప్ప ఊరటనిస్తుందని ఆయన తెలిపారు.ప్రజల ఆరోగ్యం,వారి కుటుంబాల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు,పేద,మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చులతో అప్పుల పాలవకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తక్షణ సహాయం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా ముందుకు సాగుతున్నాయని,ప్రజల సమస్యలకు వేగంగా స్పందించే పాలనను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు,కష్ట కాలంలో ప్రజలకు ధైర్యం చెప్పి,అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి కుటుంబానికి భరోసాగా నిలవడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 5లక్షల ఎల్.ఓ.సి ఆమోద పత్రం అందజేత



ఎల్. ఓ. సి ఆమోద పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

పాయకాపురం,జూన్4(ఆంధ్రప్రభ):కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తితే వారి వైద్యానికి తగిన ఆర్థిక స్తోమత లేకపోతే ప్రభుత్వం తక్షణమే ఎల్. ఓ. సి ద్వారా ఆసుపత్రిలో వైద్య ఖర్చులు భరిస్తుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సింగ్ నగర్ సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక25వ డివిజన్ ఆరండల్ పేట ప్రాంతానికి చెందిన మొరం వెంకటేశ్వరరావు నరాల బలహీనత కారణంగా అపస్మారక స్థితిలో ఉండగా, అతని కుటుంబ సభ్యులు డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మాచర్ల గోపినాద్ పావని వద్దకు విషయం తెలుపగా, వెంటనే మాచర్ల గోపినాద్ పావని గురువారం ఎమ్మెల్యే బొండా ఉమా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మొరం వెంకటేశ్వరరావు ఆరోగ్యానికి సంబంధించిన ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు ఎల్. ఓ. సి ద్వారా ఐదులక్షల పదిహేనువేల రూపాయిలు ఆమోద పత్రాన్ని అందజేశారు.

## వైసీపీ నిరసన



పామర్రు , జూన్ 4 (ఆంధ్రప్రభ) : పామర్రు పట్టణమునందు వైసీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన సందర్భంగా వెన్నుపోటుకు రెండేళ్లు అనే పేరుతో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీశ్రేణులుపాల్గొన్నారు.

# భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

సత్యనారాయణపురం, జూన్ 4(ఆంధ్రప్రభ) : భార్యను వేధిస్తున్న కేసులో భర్తపై సత్యనారాయణపు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఎద్దు స్టెల్లా కేతలిన్ అనే మహిళ నివసిస్తోంది. ఈమెకు 2025వ సంవత్సరంలో ప్రభు కిరణ్ అనే వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. భర్త నర్సరావు పేట ఎస్ బి ఐ బ్యాంక్ లో అసిస్టెంట్ మేనేజర్ గా పని చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వివాహం జరిగిన రెండు నెలలు భర్త బాగానే చూసుకునేవాడని ఆ తర్వాత నుండి ప్రతి రోజూ మద్యం సేవించి హింసించేవాడని అత్తకూడా వత్తాసు పలుకుతుందని వీరిద్దరి బారి నుండి తనకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులు ఫిర్యాదు లో తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సత్యనారాయణపురం పోలీసులు తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష

విజయవాడ క్రైమ్, 4 జూన్ (ఆంధ్రప్రభ) : మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై న్యాయస్థానం కఠిన చర్యలు తీసుకుంది. విజయవాడ వన్‌టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సెక్టర్-1 పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 15 మందిని గురువారం 1వ స్పెషల్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ కోర్టు, విజయవాడ న్యాయమూర్తి కాసాని సీతామహాలక్ష్మి ఎదుట పోలీసులు హాజరుపరిచారు.కేసులను విచారించిన న్యాయమూర్తి 12 మందికి ఒక్కొక్కరికి 10,000 చొప్పున 1.20 లక్షల జరిమానా విధించారు. అలాగే ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల చొప్పున, మరో వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు రు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


इंडियन बैंक Indian Bank ALLAHABAD

## ఇండియన్ బ్యాంక్

మొగల్రాజపురం శాఖ
విజయవాడ,
ఫోన్ : 991222 3803

**స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన** (అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, మొగల్రాజపురం శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **ప్రతీకాత్మక / నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం** చేసుకున్న సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది. 24-06-2026** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **తేది.03.06.2026** నాటికి **మొత్తం బకాయి రూ.5,73,89,236/-(రూపాయలు ఐదు కోట్లు డెబ్బై మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే)** మరియు **తేది:04.06.2026** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా

**ఋణగ్రహీత: 1.శ్రీమతి అరసవిల్లి వీర వెంకట లక్ష్మి, భర్త: శ్రీ అరసవిల్లి దుర్గారావు (ఋణగ్రహీత & తనఖాదారు)**
**2.శ్రీ.అరసవిల్లి మురళీ మనోహర్ సిద్ధార్థ, తండ్రి: శ్రీ అరసవిల్లి దుర్గారావు (ఋణగ్రహీత)**
**3.శ్రీ.అరసవిల్లి దుర్గారావు తండ్రి: శ్రీ సన్యాసి (హామీదారు)**
**4.శ్రీ.అరసవిల్లి సత్య నాగ వెంకట లక్ష్మి దుర్గా ప్రసన్న, తండ్రి: శ్రీ అరసవిల్లి దుర్గారావు (హామీదారు)**
**5.శ్రీ.అరసవిల్లి సాయిస్వరాజ్ (హామీదారు) మరణించినందున:**
**5(i) శ్రీ అరసవిల్లి దుర్గారావు తండ్రి: సన్యాసి 5(ii) శ్రీమతి అరసవిల్లి వీర వెంకట లక్ష్మి, భర్త: శ్రీ అరసవిల్లి దుర్గారావు,**
**పై అందరి నివాసం:** డోర్ నెం.32/26-53, ఏలూరు రోడ్, మాచవరం, ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర, విజయవాడ -520004 & డి.నెం.32-26-5/5, మా సూపర్ మార్కెట్ పక్కన, డివైన్ స్ట్రీట్, మాచవరం, విజయవాడ - 520004

**తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు:**

ఆంధ్రప్రదేశ్, NTR జిల్లా, గుణదల, విజయవాడ తూర్పు జ్యుడీషియల్ పరిధి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందలి మాచవరం దగ్గర, ఏలూరు రోడ్, పాత మున్సిపల్ వార్డ్ నెం 27/3, ప్రస్తుత వార్డ్ నెం 6, రెవెన్యూ వార్డ్ నెం 16, బ్లాక్ నెం 09, ఎన్.టి.ఎస్ నెం 23/2పి మరియు 24, తదుపరి నెం 23/2పి, 24/1, పాత అసెస్మెంట్ నెం.24673/బి, 24806/I, తదుపరి అసెస్మెంట్ నెం.203214, 203215, 204048 మరియు 204049, ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073098209, 1073098210, 1073099043 మరియు 1073099044, డోర్.నెం.32-26-53 మరియు 32-26-53/1 నందలి 580.00 చదరపు గజాలు లేదా 484.95 చదరపు మీటర్ల విస్తీర్ణం గల, ఆర్.సి.సి. పైకప్పుతో కూడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం. **సెర్సాయ్ ఐడి: 200074333340**
**హద్దులు: తూర్పు:** వేమూరు శోభారాణి ఆస్తి, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **పడమర:** సురేంద్ర టవర్స్, **ఉత్తరం:** ఏలూరు రోడ్ గా పిలువబడే మున్సిపల్ రోడ్.

**రిజర్వు ధర : రూ.5,51,00,000/-, ధరావతు : రూ.55,10,000/-,బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-, ఆస్థి ఐడి.IDIB7521982494**
పై ఆస్తులపై ఋణభారాలు : **లేవు** (గమనిక: బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)

**ఇ-వేలం తేది మరియు సమయం : 24-06-2026, ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 05.00 గం॥ల వరకు**

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ **https://baanknet.com** ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్ నెంబర్ :82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు **EMD** స్టేటస్ కొరకు **support.baanknet@psballiance.com** కు ఈ-మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు, ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్, వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు: 82912 20220 ను సంప్రదించండి
**https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.
**ఆస్తి తనిఖీ కొరకు 991 222 3803 ను సంప్రదించండి**

**తేది : 03.06.2026,** ప్రదేశం: మొగల్రాజపురం **సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**